క్లుప్తంగా

ముద్దాడలో పుస్తక వితరణ



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: ముద్దాడ ప్రాథమిక పాఠశాలలో సుమారు 70 మంది విద్యార్థులకు గురువారం రోటరీ క్లబ్ ఆమదాలవలస టౌన్ క్లబ్ సర్వీస్ ప్రాజెక్ట్ ప్రతినిధి పల్లె తేజాలక్ష్మీ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్నులు, బాక్స్‌లు, డ్రాయింగ్ పుస్తకాలు, పలకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి రోటరీ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్‌లో భాగంగా పుస్తక సామగ్రి అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మణిపాత్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నాగలక్ష్మీ, పద్మజ, గణపతిరావు, శ్రీనివాసరావు, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

షిర్డీసాయికి క్షీరాభిషేకం



శ్రీకాకుళం కల్చరల్: ఏపీహెచ్‌బీ కాలనీలోని షిర్డీసాయి ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీనివాసశర్మ నేతృత్వంలో స్వామివారికి క్షీరాభిషేకం చేశా రు. అఖండ భజన అనంతరం శేజ్ హారతి నిర్వహించారు.

అటవీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలియజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

ఎచ్చెర్ల క్యాంపస్: తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో పనిచేస్తున్న అటవీ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. అటవీ కార్మికులకు మద్దతుగా గురువారం ఎచ్చెర్లలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణకు ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీ వేంకటేశ్వరా ఇంజినీరింగ్ కళాశాల, మోటీవ్ గో ఎడ్యుకేషన్ అకాడమీ(విశాఖపట్నం) సంస్థలు విద్యార్థులకు నైపుణ్య శిక్షణలు అందించేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సి.వి.రమణమూర్తినాయుడు, అకాడమి సీఈవో ఆర్.శ్రీకాంత్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. నైపుణ్య శిక్షణ, ఇన్‌టర్న్‌షిప్ పక్కాగా అమలు చేయనున్నట్లు వివరించారు.

బాధిత కుటుంబానికి సాయం



సాయం అందజేస్తున్న నాయకులు అప్పలనాయుడు, శంకరరావు

లావేరు: మండలంలో ఈ నెల 26న కురిసిన భారీ వర్షం ధాటికి మురపాక గ్రామానికి చెందిన దుక్క భద్రయ్య ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న పెదలింగాలవలసకు చెందిన ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు, ఎచ్చెర్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జరుగుళ్ల శంకరరావులు గురువారం మురపాక వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నగదు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మురపాక ఎంపీటీసీ తేనేల సురేష్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు, పీఎంసీ చైర్మన్ లంకలపల్లి మల్లేశ్వరరావు, నాయకులు పతివాడ గురునాయుడు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై తక్షణ పరిష్కారం

జి.సిగడాం: ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన స్పందనకు వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు సిబ్బందికి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలను గుర్తించి సచివాలయం పరిధిలోనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ నిశ్చల, ఈఓపీఆర్‌డీ ఎస్.శ్రీనివాసరావు, ఎంఈఓలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

పేదలకు రక్ష..జగనన్న సురక్ష



శ్రీకాకుళం రూరల్: ఇప్పిలిలో ధ్రువపత్రం అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు రక్షగా నిలుస్తోందని వక్తలు పేర్కొన్నారు. గురువారం పలు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. 11 రకాల సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- శ్రీకాకుళం రూరల్/ఎచ్చెర్ల క్యాంపస్/జి.సిగడాం/రణస్థలం



ఎచ్చెర్ల క్యాంపస్: కొంగరాంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి



జి.సిగడాం: జి.సిగడాంలో అర్హులకు ధ్రువపత్రాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రణస్థలం: వల్లభరావుపేటలో అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న పిన్నింటి సాయికుమార్

మహిళా డిగ్రీ కళాశాల 6వ సెమిస్టర్ ఫలితాలు వెల్లడి



ఫలితాలు విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్ర, అధ్యాపకులు, సిబ్బంది

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల 6వ సెమిస్టర్ ఫలితాలను గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 88.84 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు.

బీఏలో 89.83 శాతం, బీఎస్సీలో 84.96శాతం, బీకాం జనరల్‌లో 98.04, బీకాం ఒకేషనల్‌లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించినట్టు వివరించారు. వి.బ్రహ్మణి (బీఏ), బి.మోహిని (బీఎస్సీ), పి.పూజ (బీకాం) మొదటి స్థానాల్లో నిలిచి బంగారు పతకాలు సాధించినట్టు చెప్పారు. ఎం.దేవయాని (బీఏ), పి.మణిప్రియ (బీఎస్సీ), జి.నీరజ (బీకాం) రజత పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి, అసిస్టెంట్ కంట్రోలర్ పి.కనకదుర్గ, కె.సుజాత, డీఈవోలు సీహెచ్ కాత్యాయిని, యు.సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం



బదిలీ టీచర్లను సన్మానిస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని పాలఖండ్యాం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కిల్లారి వెంకటరమణ, సీహెచ్ కృష్ణప్రసాద్, బి.మధురాణి, జగదీష్‌లకు గురువారం హెచ్‌ఎం వి.విష్ణు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండువ వెంకటరమణ, సీహెచ్ భవాని, వి.రాము, యు.ఆదిలక్ష్మి, మక్క సూర్యనాయుడు, ఏవీ రత్నం, బి.కృష్ణవేణి, ఆర్‌ఎల్ కుమారి పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధికి కృషి



కోనేరు వద్ద మొక్కలు నాటుతున్న పీడీ చిట్టిరాజు

రణస్థలం: భూగర్భ జలాలు పెంపొందించడంతో పాటు చెరువుల చుట్టూ మొక్కలు పెంచడం మంచి విషయమని డ్వామా పీడీ చిట్టిరాజు అన్నారు. జె.ఆర్.పురంలోని శివాలయం కోనేరు పనులను గురువారం పరిశీలించారు. గట్టుపై కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేరు అభివృద్ధికి రూ. 5లక్షలు మంజూరైనట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతోనే చెరువుల అభివృద్ధి సాకారం అవుతుందని చెప్పారు.

కార్యక్రమంలో ఏపీవో ఎం.శ్రీనివాసనాయుడు, ఉపాధి జేఈ గౌరీశంకర్, సర్పంచ్ బవిరి రమణ, అంబేడ్కర్ వర్సిటీ పీడీ మన్నెల శ్రీనివాస్ యాదవ్, వైఎస్సార్ సీపీ నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, పిన్నింటి సత్యంనాయుడు, టీకి బ్రహ్మాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డియ్య, మేట్లు పాల్గొన్నారు. లావేరు: మండలంలోని జీజీ వలస, కేశవరాయునిపురం గ్రామాల్లో గురువారం పీడీ చిట్టిరాజు పర్యటించి ఉపాధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో ఆర్.సత్యవతి, జేఈ లెనిన్‌బాబు, టీఏలు హైమావతి, గౌరునాయుడు, రవి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



నవ్యకు ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: శ్రీశ్రీ ఫౌండేషన్ టీచర్స్ తరపున కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా గురువారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సింగుపురంలోని క్రాంతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థిని డి.నవ్య ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్ గుండ అమ్మడు అభినందించారు.

అందరి సహకారంతో ఏడు వేల పత్రాల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జి.సిగడాం: మండలంలో ఈ నెల 3 నుంచి నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏడు వేలకు పైగా ధ్రువపత్రాలు అందించామని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షులు బూరాడ వెంకటరమణ, మండల జేసీఎస్ కన్వీనర్ జోల వెంకటరమణ అన్నారు. గురువారం జి.సిగడాంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 332 క్లస్టర్లలో 18476 గృహాలకు గాను 15982 నివాసాల్లో సర్వేచేసి 6980 టోకెన్లు అందజేయగా అందులో 6719 మందికి వివిధ ధ్రువపత్రాలు పంపిణీ చేశామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూపతి సురేష్‌కుమార్, ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ, మాజీ సర్పంచులు నాయని సింహాచలం, వెలిది సాయిరాం, మహాదాస్యం నారాయణరావు, నాయకులు పిన్నింటి రామినాయుడు, తొండ్రోతు సురేష్‌కుమార్, ముద్దాడ గౌరీ, మజ్జి రమణ, అలపాన శ్రీనివాస్‌రెడ్డి, దున్నా రాంప్రసాద్, వల్లిరెడ్డి రమణ పాల్గొన్నారు.

చినరావుపల్లిలో ఎస్‌బీఐ పల్లె నిద్ర

ఎచ్చెర్ల క్యాంపస్: చినరావుపల్లిలో గురువారం ఎచ్చెర్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సిబ్బంది పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ సనపల గిరిబాబు ఆధ్వర్యంలోని సిబ్బంది బ్యాంకు సేవలు, ప్రజా ప్రయోజనాలను వివరించారు. పంట రుణాలు, స్వయం సహాయ సంఘాల రుణాలు, బీమా, బ్యాంకు ఖాతాలు సేవలు, ఫిక్సిడ్ డిపాజిట్లు, బ్యాంకు ఖాతాలు రకాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలు ఉపయోగించుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది శంకర్, గిరీష్ పాల్గొన్నారు.

మండల పరిషత్ సమావేశం రేపు

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు హాజరుకావాలని కోరారు.

రైతు అభ్యున్నతికే కిసాన్ సమృద్ధి కేంద్రాలు



గారలో సమృద్ధి కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

గార/ఎచ్చెర్ల క్యాంపస్: రైతుల అభ్యున్నతి కోసం ప్రధానమంత్రి రైతుల సమృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పండి యేగేశ్వరరావు అన్నారు. గురువారం గారలోకిసాన్ సమృద్ధి కేంద్రాలు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరంగి తిరుపతిరావు, జనరల్ సెక్రటరీ గుడేటి శ్రీను, కురమాన మల్లేసు పాల్గొన్నారు.

రైతులు ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి సురేష్ అన్నారు. ఎస్ఎంపురంలో కిసాన్ సమృద్ధి కేంద్రాల సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కింతలి ఈశ్వరరావు, బీజేపీ నాయకులు సంపతరావు నాగేశ్వరరావు, తమ్మినేని గోవిందరావు పాల్గొన్నారు.

కళాకారుడికి సన్మానం



సత్యంను సన్మానిస్తున్న కళాకారుల సంఘ సభ్యులు

రణస్థలం: బ్యాండ్ కళారంగంలో విశేష సేవలందించిన రణస్థలానికి చెందిన పరిమెళ్ల సత్యనారాయణ (సత్యం)కు శ్రీ సంపత్ వినాయక ఉత్తరాంధ్ర బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. విశాఖపట్నంలో దక్షిణ ఎమ్మెల్యే వి.గణేష్‌కుమార్, కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం చేతుల మీదుగా సత్యంకు త్యాగరాజ స్వామి చిత్రపటం బహుకరించి సన్మానించారు.

పెరటి తోటల పెంపకంపై దృష్టి సారించాలి



కొత్తకుంకాంలో కూరగాయల విత్తనాలు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త కిరణ్

లావేరు : పెరటి తోటల పెంపకంపై మహిళలు దృష్టి సారించాలని ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ అన్నారు. కొత్తకుంకాంలో కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మహిళా రైతులకు పెరటి తోటల పెంపకంపై శిక్షణ నిర్వహించారు. ఐదు సెంట్ల స్థలంలో 11 రకాల కూరగాయలు పెంపకం, యాజమాన్య పద్ధతులను వివరించారు. అనంతరం ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు జి.తిరుమలరావు, సీపాన రాజారావు, మహిళా రైతులు పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన



ముద్దాడలో చెరువును తలపిస్తున్న పంట పొలాలు

ఎచ్చెర్ల క్యాంపస్/ఎచ్చెర్ల: ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. ముద్దాడ, కొంగరాం, బొంతలకోడూరు, తమ్మినాయుడుపేట, ధర్మవరం ప్రాంతాల్లో పంట పొలాలు నీటితో నిండిపోయాయి. నారుమడులు నీటమునిగాయి. గురువారం వర్షం తగ్గటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. పలు ప్రాంతాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లింది.



అల్లినగరం వద్ద మొక్కజొన్న పంటలో చేరిన నీరు



కోతకు గురైన కొయ్యవానిపేట రోడ్డు

త్యాగనిరతికి ప్రతీక మొహర్రం



సిద్ధంగా ఉన్న పీర్లు

శ్రీకాకుళం కల్చరల్: ఇస్లామియా ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇమామ్ హుస్సేన్, హాసేన్‌ల త్యాగనిరతిని పురస్కరించుకుని శ్రీకాకుళం జెండాల వీధి, హజరత్ బంగేషా బాబా ఆస్థానంలో ఈ నెల 28న సాయంత్రం మొహర్రం పండుగ జరుపుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక్కడికి కుటుంబ సమేతంగా వచ్చి దట్టీలు సమర్పిస్తారు. జి.టి.రోడ్డులోని జామియా మసీద్, హుస్సేనీ మసీదుల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.

నీట్ ర్యాంకర్‌కు సన్మానం



ఆశీష్‌ను సన్మానిస్తున్న పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నీట్ ర్యాంకర్ పొట్నూరు ఆశిష్ మరిన్ని శిఖరాలను అధిరోహించాలని పశుసంవర్థకశాఖ జేడీ కిషోర్ అన్నారు. జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో ఈడీ పొట్నూరు సూర్యం తనయుడు ఆశీష్‌కు గురువారం శాఖ ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీడీ జగన్నాథం, పి.మనోజ్‌కుమార్, ఏడీ కె.రాజగోపాల్, ఎం.రవికృష్ణ, డాక్టర్లు బాలకృష్ణ, డాక్టర్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సింహాచలం



సింహాచలంకు అభినందనలు తెలుపుతున్న లెక్చరర్లు

రణస్థలం: రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జి.సింహాచలం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన సీహెచ్ సూర్యప్రసాద్ విశాఖ జిల్లా భీమునిపట్నంకు బదిలీపై వెళ్లారు. సింహాచలం ఇదే కళాశాలలో జువాలజీ లెక్చరర్‌గా పనిచేస్తూ పూర్తి అదనపు ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యాపకులు అభినంధనలు తెలిపారు.

నిస్వార్థ సేవలకు చిరునామా సావిత్రి

శ్రీకాకుళం అర్బన్: తెలుగు ఇండస్ట్రీలో మహానటిగా పేరుగాంచిన సినీ నటి సావిత్రి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో అగ్రస్థానంలో నిలుస్తూ వుండే వారని, ఆమె మరణానంతరం ఆమె పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి వివిధ రంగాల్లో సేవలు అందించే వారిని గౌరవించడం మంచి సంప్రదాయమని వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు జి.ఇందిరా ప్రసాద్, పి.జి.గుప్తా అన్నారు. సినీ ఇండస్ట్రీలో మకుటం లేని మహారాణిగా ఎదిగిన మహానటి సావిత్రి కళాసమితి అవార్డ్ స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడుకి వరించడం పట్ల వాకర్స్ సభ్యులు గురువారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు బి.దేవీప్రసాద్, ఐ.కె.రావు, డాక్టర్ జి.ఎన్. రావు, మెట్ట దనుంజయ భట్లు, ఎస్.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విధులపై అవగాహన అవసరం



మేట్లకు శిక్షణ ఇస్తున్న ఏపీడీ

ఎచ్చెర్ల: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మేట్లు తమ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏపీడీ లోకేష్ అన్నారు. గురువారం ముద్దాడ గ్రామంలో మేట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మేట్లు వేతనదారులకు పనివేళలపై అవగాహన కల్పించాలని సూచించారు. గిట్టుబాటు కూలీ అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శోభాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కుశాలపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురంలో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మొదలవలస చిరంజీవి తెలిపారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.